www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 7 జనవరి 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



25లోగా పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

దాళ్వా పండించే రైతులంతా జనవరి 25 లోగా పంట నమోదు చేసుకోవాలని స్థానిక ఆర్థిక సెంటర్లలో రైతులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎడిఎ జయ రామలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె గ్రామ వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో పంట నమోదు చేస్తూ రైతులకు కావలసిన ఎరువులు ఆర్‌బికెల ద్వారా సరఫరా చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. పంట నమోదు మొత్తం ఈ నెల 25 లోపు పూర్తి చేయాలన్నారు. దీనికి సంబంధించిన ఇకెవైసి పెండింగ్ ఉన్న వారిని ఈ నెల 15 లోపు పూర్తి చేయాలని అలాగే అనర్హులను తొలగించాలన్నారు. దాళ్వా రైతులకు పంట దిగుబడి కి సంబంధించిన సూచనలు సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బలుసు రవి, మండలంలోని గ్రామ వ్యవసాయ ఉద్యానవన సహాయకులు పాల్గొన్నారు

పంట రుణాల పెంపునకు నిర్ణయం

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సాగు కొరకు ముందస్తుగా సాగునీరు విడుదల చేస్తోందని ఆ దిశగా మూడు పంటలు పండించుకునేందుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ 15శాతం పెంచి పంట రుణాలు మంజూరు చేసేందుకు జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ నిర్ధారించిందని జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా పేర్కొన్నారు .శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించి వివిధ పంటల రుణాలకు సంబం ధించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచుతూ నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం డెల్టా ప్రాంతంలో మూడు పంటలు సమద్ధిగా పండించాలనే సంకల్పం తో సాగునీరు ముందుగా విడుదల చేయడంతో పాటు బ్యాంకు ద్వారా పంట రుణాలను పెంచుతూ నిర్ణ యాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్త నాలు ఎరువులు పురుగు మందులు సకాలంలో అందిస్తారని అన్నారు. రైతులు మూడో పంటకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. డిసిసిబి ఛైర్మన్ ఎ.వీర్రాజు మాట్లాడుతూ అన్ని పంట రుణాలను ఆయా శాఖల అధికారులు ప్రతిపాదించిన విధంగా పెంచేందుకు పూర్తిగా చర్యలు చేపట్టడమన్నారు. 20 23-24 సంవత్సరానికి సంబంధించి తొలిమొట్టమొదటి సారిగా జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసిబి సిఇఒ నరసింహారాజు డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు వ్యవసాయ అనుబంధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు, అభ్యుదయ రైతులు, ఎన్‌జిఒలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు

స్ప్రేయింగ్ డ్రోన్ ప్రారంభం

ఉప్పలగుప్తం మండలం దేవగుప్తం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది లక్షల అంచనా వ్యయంతో కొనుగోలు చేసిన వైయోమిక్ వ్యవసాయ స్ప్రేయింగ్ డ్రోన్ ను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల కొరత ఏర్పడుతున్న దష్ట్యా వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా ఉప్పలగుప్తం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం తీసుకున్న చర్యలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. నానో ఎరువులు , క్రిమిసంహారక మందులు తక్కువ కాలవ్యవధిలో వ్యవసాయ క్షేత్రాలలో చల్లేందుకు ఈ విధానం ఎంతగానో దోహదపడుతుం దన్నారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ ఆకులు వీర్రాజు, డిఆర్ఒ సిహెచ్. సత్తిబాబు, కంపెనీ ప్రతినిధులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కాకి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

విద్యావ్యాప్తికి రమణారావు కృషి అభినందనీయం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

విద్యకున్న విలువలను గుర్తించి విద్యావ్యాప్తికి కృషి చేస్తూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న రమణారావు సేవలు అభినందనీయమని ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఎనిమిది ఉన్నత పాఠశాలల్లో టెన్త్ తరగతి పరీక్షలకు సిద్ధపడుతున్న 600 మందికి పైగా విద్యార్థులకు యుటిఎఫ్ ముద్రించిన సుమారు రో.40 వేలు విలువ చేసే స్టడి మెటీరియల్ పుస్తకాలను అమలాపురం నియోజ కవర్గం వైసిపి నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు విద్యార్థులకు సమ కూర్చారు. గొల్లవిల్లి జెడ్‌పిఉన్నత పాఠశాల్లో హెచ్‌ఎం,ఎల్.రాణి అధ్యక్షతన శుక్రవారం యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్‌ఎల్‌సి వెంకటేశ్వరరావు, రమణారావు లు స్టడి మెటీరియల్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. రమణారావు మాట్లాడుతూ మండలంలో టెన్త్ పరీక్షల్లో పదికి పది మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు తాను నగదు బహుమతి అందజేస్తానని తెలిపారు. పుస్తకాలను సమకూర్చిన రమణారావును యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుత్తుల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎమ్ఎల్‌సి వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ, ఎంపిటిసి దోనిపాటి బాలమ్మ, ఎంఇఒ కె.కిరణ్ బాబు, యుటిఎఫ్ మండల కార్యదర్శి అత్తిలి సురేష్ కుమార్, జిల్లా కార్యదర్శి పివివి.విశ్వప్రసాద్, యుటిఎఫ్ నాయకులు బిబిఆర్.ప్రసాద్, పద్మనాభరాజు ఆయా పాఠశాలల హెచ్‌ఎం లు పాల్గొన్నారు.



స్టడీమెటీరియల్అందిస్తున్న ఎమ్ఎల్‌సి ఐవి, రమణారావు

హనీకి రూ.10వేల పింఛను మంజూరు

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం నక్కా రామేశ్వరం గ్రామానికి చెందిన కొప్పాడి రాంబాబు నాగలక్ష్మి దంపతుల కుమార్తె హనీకి రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.10వేలు చొప్పున భద్రత పింఛన్ మంజూరు చేసిందని కలెక్టర్ హిమాన్ష్ శుక్లా అన్నారు. శుక్రవారం ఈ మేరకు స్థానిక కలెక్టరేట్లో ఆయన ఛాంబర్ నందు ఆయా దంపతుల కుమార్తెకు మొట్ట మొదటి పింఛన్‌ను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గంటి పెద పూడి లంక పర్యటన సందర్భంగా సిఎం జగన్ వారికి ఇచ్చిన హామీకు అను గుణంగా గతంలో రూ.కోటి హనీ భవిష్యత్తు కొరకు కేటాయిం చారన్నారు. ఇప్పుడు హనీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నెల నెలా రూ.10,000 చొప్పున పింఛన్ మంజూరు చేశార న్నారు. హనీ విద్యాభ్యాసం కొరకు స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు ఉచితంగా ప్రవేశం కల్పించి అన్ని విధాలుగా సహాయం అందిస్తానని కలెక్టర్ దంపతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిఆర్ఒ సిహెచ్. సత్తిబాబు, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, ఎంపిడిఒ సరోవర్, కొమరగిరిపట్నం ప్రెసిడెంట్ విజయలక్ష్మి, డిపిఎం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్

వక్ఫ్ బోర్డు ఆస్తుల రక్షణకు కార్యాచరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

జిల్లాలో ఆక్రమణలకు గురైన వక్ఫ్ బోర్డు ఆస్తులను గుర్తించి వాటి పరిరక్షణకు కార్యాచరణ చేపట్టామని జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షెడక్ అబ్దుల్ ఖాధర్ పేర్కొన్నారు. మామిడికుదురు సున్నీ జామియా మసీదులో శుక్రవారం మసీదు కమిటీ అధ్యక్షుడు ముసూద్ మొహిద్దీన్ అధ్యక్షతన జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ బోర్డుకు జిల్లాలో1466 ఎకరాల భూములు ఉన్నాయన్నారు. వాటిలో 141 ఎకరాలు మాత్రమే బోర్డు పరిధిలో ఉన్నాయన్నారు. మిగిలిన 1086 ఎకరాలు ఆక్రమణలకు గురైనాయి వాటిపై రెవెన్యూ ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్‌తో పాటు వైస్ ఛైర్మన్ సజ్జోద్ హుస్సేన్, కార్యదర్శి మహ్మద్ జాఫర్ హుస్సేన్, సభ్యులు ఎం.డి.హహ్మద్ అలీషా తదితరులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ కటకంశెట్టి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ తదితరులు

పెరటి కోళ్ల పెంపకంతో జీవనోపాధి

ప్రజాశక్తి -కాట్రేనికోన

గ్రామీణ ప్రాంత మహిళలు పెరటి కోళ్ల పెంపకంతో జీవనోపాధికి బాటలు వేసుకోవాలని కాట్రేనికోన జెడ్‌పిటిసి సభ్యులు నేల కిషోర్ కుమార్ కోరారు. కాట్రేనికోన ఐకెపి కార్యాలయంలో నిర్వహించిన పెరటి కోళ్ల పెంపకం యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలానికి మొదటి విడతగా వంద యూనిట్లు మంజూరు అయ్యాయాని, ఒక్కొక్క యూనిట్‌లో 5 పుంజులు, 10 పెట్టల చొప్పున ఉంటాయన్నారు. కావలసిన వారు ఐకెపి కార్యాలయంలో సంప్రదించాలని ఎపిఎం వెంకటేశ్వరరావు కోరారు. సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ అధ్యక్షతన కార్యక్రమంలో వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు, ఎంపిటిసి సభ్యుడు మోకా చంద్ర నాగరత్నం వైసిపి మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి, సొసైటీ అధ్యక్షులు జగడం బాలయోగి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కోళ్ల పెంపకం యూనిట్లు పంపిణీ చేస్తున్న జెడ్‌పిటిసి తదితరులు

విజేతలకు అభినందన

ప్రజాశక్తి-మండపేట

ముంబైలో జరిగిన ఆర్ట్ కాంపిటీషన్ పోటీలో ప్రతిభ కనబరిచిన పైడిమళ్ల రాజు, మందపల్లి శ్రీ చరణ్ లను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.



విజేతలను అభినందిస్తున్న రాణి

కలుపు నివారణపై అవగాహన

ప్రజాశక్తి -రామచంద్రపురం

దాళ్లాలో వరి చేలలో కలుపు మొక్కల నివారణపై రైతులకు సరైన అవగాహన కల్పించాలని రామచంద్రపురం మండల వ్యవసాయ అధికారి ఎన్.సత్యప్రసాద్ తెలిపారు. గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఆర్‌బికె వద్ద దాల్వా పంటకు సంబంధించిన ఎరువులు సిద్ధంగా ఉన్నాయన్నారు. వాటిని గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకు తెలియజేసి వారికి వివరాల అందజేయాలన్నారు. అదేవిధంగా ప్రతి రైతు ఇకెవైసి చేయించుకోవాలన్నారు.



ఒలింపియాడ్ రెండవ దశకు ఎంపికైన విద్యార్థులు

ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని తాపేశ్వరం శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ఈ విద్యాసంవత్సరంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఒలింపియాడ్ పోటీపరీక్షల్లో అద్భుత ప్రతిభకనబరచి రెండవ దశ పోటీ పరీక్షకుఎంపికయ్యారని స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మినారాయణ అన్నారు. శుక్రవారం స్కూల్లో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఐఎన్‌టియస్‌ఒ ఒలింపియాడ్ సంస్థనిర్వహించిన మ్యాథమెటిక్స్, సైన్స్, అర్థమెటిక్, ఇంగ్లిష్, జికె పరీక్షల్లో తమ విద్యార్థులు రాణించి ఫిబ్రవరి నెలలో జరిగే రెండవదశ పరీక్షకు హాజరవుతారన్నారు. అనంతరం రీజనల్ ఇన్‌ఛార్జి నరేష్ మాట్లాడుతూ ఈ పరీక్షకు 550 మంది విద్యార్థులు హాజరుకాగా 263మంది ఒలింపియాడ్ రెండవదశ పరీక్షకు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాము, డిన్ అరుణ్, సి-ఇన్‌ఛార్జి లీలాకష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అసలు కేసుల కంటే.. ధిక్కారణ కేసులే ఎక్కువున్నాయి.. సార్!!!

లబ్ధిదారులకు పింఛన్ల అందజేత

ప్రజాశక్తి-యంత్రాంగం

వైఎస్ఆర్ పింఛను కానుక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పలుచోట్ల లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీచేశారు. వివరాలు ఇవి..

ఐ.పోలవరం వైఎస్ఆర్ పెన్షన్ కానుక వారోత్సవాల్లో భాగంగా ఐ.పోలవరంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఇన్ ఛార్జ్ ఎం పి డిఒ ఎ.లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి సమక్షంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఆమె అధ్యక్ష తన జరిగింది. ముమ్మిడివరం ఎమ్ఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ హాజరై మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి 13రకాల పింఛన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు .మండలంలో కొత్తగా మంజూరైన 355 మంది పింఛన్ దారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి తోట మాణిక్యాల రావు, పిన్నమరాజు సత్యనారాయణరాజు, జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షులు దంతులూరి రాఘవరాజు, వైసిపి మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతిరాజు, ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మ విత్తనాల శ్రీనివాసరావు, సుంకర నాగబాబు, బి సి సెల్ మండల అధ్యక్షులు దొమ్మేటి దుర్గాప్రసాద్. ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు మోర్త చిన్నా, సఖిలే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** కె.గంగవరం మండలంలో శివలలో సర్పంచ్ అనసూరి సాయిబాబు ఆధ్వర్యంలో పింఛన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. కార్య క్రమం లో వైసిపి నాయకులు సుబ్బు, కార్యదర్శి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. జగన్నాయకులుపాలెం గ్రామ సచివాలయ కన్వీనర్‌గా సాధే రాజేష్ నియామకం పట్ల గ్రామ సర్పంచ్ అని శెట్టి రామకృష్ణ వ్యక్తం చేశారు. సాదే రాజేష్ కుమార్ మాట్లాడుతూ కన్వీనర్ గా నియమించినందుకు మంత్రి వేణుకు యువ నాయకులు నరేన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సభ్యులు బల్ల సుధాకర్ పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్ రెడ్డి వార్డు సభ్యులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



ఐ.పోలవరంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ముమ్మిడివరం ఎమ్ఎల్ఎ పొన్నాడ



శివల గ్రామంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ తదితరులు



జగన్నాయకులపాలెంలో పింఛన్లు అందజేస్తున్న సర్పంచ్ రామకృష్ణ,సాదే రాజేష్

కలెక్టర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి -అమలాపురం

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లా కి శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు నూతన సంవత్సరం సందర్భంగా శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూడా మంత్రికి, ఎంపీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

పేరూరులో డ్రైడే ఫ్రైడే పరిశీలన

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

పేరూరు పిహెచ్‌సిపరిధిలో గల కామనగరువు పంచాయతీ నందు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వ:హిస్తారు. దీనిలో భాగంగా పితానివారిపాలెం నందు జరుగుతున్న డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి అంగనవాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకిచ్చే పోషకాహారం గురించి అడిగి, సెంటర్ ను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అదేవిధంగా స్వయం సహాయక గ్రూపులు, గర్భిణులు, బాలింతలకు, రక్తహీనత గురించి అవగాహన కార్యక్రమంలో పాల్గొని రక్తహీనత, పోషకాహారం తదితర అంశాలపై తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరిం చారు. వైద్య ఆరోగ్య సిబ్బంది పనితీరు గురించి ప్రజలకు అందుతున్న సేవలు గురించి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నక్కా అరుణకుమారి, స్థానిక వైద్యాధికారి డాక్టర్ వెన్నెల సాహితి, ఆరోగ్య విస్తరణాధికారులు రాయుడు రామకష్ణమూర్తి, డివి.ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్య కర్తలు, అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారుల అవస్థలను పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి-మండపేట

వారం వారం పర్యటనలో భాగంగా శుక్రవారం ఎమ్ఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు స్థానిక గొల్లపుంత కాలనీలోని టిడ్కో ఇళ్ల సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించి మూడు నెలలు కావస్తున్నా నేటికి ఇక్కడి ప్రజలకు వారి అవసరాల నిమిత్తం నీరు అందించలేకపోయారని మండిపడ్డారు. నెలకు సుమారు రూ.3 వేలు అద్దె చెల్లిస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకర మన్నారు. మూడు నెలల నుంచి వాటర్ ట్యాంకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం ఇది అన్నారు. వసతులు కల్పిం చడంలో ఈ ప్రభుత్వానికి చేతకాకపోతే తనే దగ్గరుండి లబ్ధిదారులు అందరికీ ఫ్లాట్లు అందించే బాధ్యత తీసుకుంటానన్నారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు , కౌన్సిలర్ లు పాల్గొన్నారు.



పుల్లేటికుర్రులో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్ఎల్ఎ చిట్టిబాబు

విప్లవాత్మకమైన సంక్షేమ పాలన

ప్రజాశక్తి - అంబాజీపేట

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విప్లవాత్మకమైన సంక్షేమ పాలన అందిస్తుందని పి.గన్నవరం ఎమ్ఎల్ఎ కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. పుల్లేటికుర్రులో శుక్రవారం గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాలనపై అవగాహన కల్పిస్తూ సంక్షేమ పథకాలు అందరికీ చేరుతున్నాయా అని ఇంటింటికి వెళ్లి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు జగనన్న ప్రభుత్వం అండగా ఉందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాసంశెట్టి చినబాబు, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎఎమ్‌సి ఛైర్మన్ వెంకట్రాజు, సొసైటీ ఛైర్‌పర్సన్ కోటబాబు, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భావ వ్యక్తీకరణ నైపుణ్యాలపై అవగాహన

ప్రజాశక్తి -మామిడికుదురు

నేటి పోటీ ప్రపంచములో ప్రతీ విద్యార్థి భావ వ్యక్తీకరణపై నైపుణ్యాలను అవగాహన పెంపొందింను కోవాలని ఆంగ్ల సాహిత్య నిపుణుడు యరుబండినర్సింహ రావు అన్నారు. మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలలో పిన్సి పల్ డివివి.సత్యనారాయణ అధ్యక్ష తన శుక్రవారం ఏర్పాటు చేసిన ఆంగ్ల భాషా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాతారు. కార్యక్రమంలో చి క్కం సత్యప్రసాద్, మోకా రంగా రావు, కె. వెంకటేష్, గాదరాడ రవి సంద్ర తదితరులు పాలుగున్నారు.



ఆంగ్ల భాషానిపుణడు నర్సింహారావు సన్మానం



చొప్పెల్లలో పాల్గొన్న టిడిపి నాయకులు

టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ...'

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్లలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు పిలుపు మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఆ పార్టీ శ్రేణులు నిర్వహించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మెర్ల గోపాల స్వామి, నేతలు ఈదల సత్తిబాబు, ఆకుల రామకృష్ణ, బల్ల హరికృష్ణ, సఖుమల్ల రాముడు, జాంపోలు వెంకట్రావు, ఆకుల అన్నవరం, అనుసూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** సిఎం జగన్ పాలనతో రాష్ట్ర అభివద్ధి తిరోగమనంలో ఉందని టిడిపి నాయకులు నాగిడి నాగేశ్వరరావు ఆరోపించారు. ఇదేం కర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని లచ్చి రాజు చెరువు, కొత్తపాలెం గ్రామాల్లో పర్య టించారు. కార్యక్రమంలో నాయకులు ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, జనిపల్లి సోమన్న, వెంట్రు సుధీర్, విత్తనాల నాగ శ్రీనివాసరావు, కముజు లక్ష్మీ రమణారావు పాల్గొన్నారు.

ఎపి సర్పంచుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యురాలిగా సునీత

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఎపి సర్పంచుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యురాలిగా బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఎన్నికైనట్లు శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం విజయవాడ రాఘవయ్య పార్క్ వద్ద ఉన్న ఎంబి విజ్ఞాన్ కేంద్రంలో ఎపి సర్పంచుల సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులుగా చిలకలపూడి పాపారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సునీతకు ప్రజా సేవలో ఉన్న అనుభవానికి తగిన గుర్తింపు లభించిందని శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు ఆమెను అభినందించారు.



సర్పంచ్ పి.సునీత



స్వామివారి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి విశ్వరూప్

వెంకన్న ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంవారు రూపొందించిన 2023 క్యాలెండర్‌ను మంత్రి పినిపే విశ్వరూప్ శుక్రవారం ఆవిష్కరించారు. తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ అర్చకులు,ఛైర్‌పర్సన్ దూడల విరీతదేవి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మంత్రి కుమారుడు పినిపే శ్రీకాంత్, చెల్లుబోయిన శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు,ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిసిసి అధ్యక్షుడు 'కామన'కు పలువురి అభినందలు

ప్రజాశక్తి - అంబాజీపేట

జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా కామన ప్రభాకరరావు నియామకం పట్ల ఆ పార్టీ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. అంబాజీపేట లో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ కామన ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. సీనియర్ నాయకులు మహ్మద్ ఆరీఫ్, మండల అధ్యక్షులు నెల్లి వెంకట రమణ, మాచవరపు శివ నారాయణ, ములపర్తి మోహనరావు, మహమ్మద్ ఇస్మాయిల్, ఆదుర్తి నారాయణ మూర్తి, కొల్లి సరోజని, డిసిసి కార్యదర్శి అప్పన శ్రీ రామకష్ణ, మామిడికుదురు మండల అధ్యక్షులు గెడ్డం వెంకటేశ్వరరావు, పులిదిండి బాలయోగి, నేలపూడి సుందర్రావు నెల్లి నాగరాజు తదితరులు కామన కు అభినందనలు తెలియజేశారు.



కామన ప్రభాకరరావు

ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్‌గా రవిచక్రవర్తి

ప్రజాశక్తి - కాకినాడ


ఛైర్మన్ రవిచక్రవర్తి

ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్‌గా తోటకూర రవిచక్రవర్తి ఎన్నికయ్యారు. గురువారం స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ అధ్యక్షతన ఫ్యాప్టో సమావేశం జరిగింది. ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి నిర్ణయాలను ఉద్యమాలతోనే ఎదుర్కోవాల్సి ఉందన్నారు. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని పెంచి, తెలుగు మీడియం ను రద్దుచేసే విధంగా పోస్టులను కుదించి ప్రభుత్వం మోసం చేస్తుంద న్నారు. దీనివల్ల ప్రభుత్వ విద్య కుంటుపడుతుందన్నారు. సిపిఎస్ రద్దు హామీని నేటికీ నెరవేర్చలేదన్నారు. ఈ సమస్యలపై ఫ్యాప్టో వేదికగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ టి.రవిచక్రవర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా కె.కాశీవిశ్వనాథ్, టి.వెంకటరావు, ఎన్.ఫిలిప్‌రాజు, కోశాధికారిగా ఎ.శరత్, సెక్రటరీగా ఎం.కూర్మారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కెవిటి.నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాస్, కెఎస్.సుబ్రహ్మణ్యం, వై.వెంకటరాజు, సిహెచ్.రవి, కల్లి రమేష్, పివిడి.ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకరవర్మ, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దవడ క్యాన్సర్‌కు అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలం కోరంగి పంచాయతీ సీతారాంపురం మూర్తి నర్సింగ్ హోమ్‌లో దవడ క్యాన్సర్‌కు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. 50 సంవత్సరాల వయస్సు గల మహిళకు అమిలోబ్లాస్టమ్ అనే ఒకరకమైన దవడ క్యాన్సర్‌కు ఆపరేషన్ చేసి దవడతో పాటు క్యాన్సర్ కంతిని తొలగించారు. ఆ స్థానంలో టైటానియం మెటల్ దవడను కృత్రిమంగా అమర్చి పేషెంట్‌కి ఎటువంటి ముఖ వైకల్యం లేకుండా విజయ వంతంగా శస్త్ర చికిత్స నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్స నాలుగు గంటల పాటు జరిగింది. మూర్తి నర్సింగ్ హోమ్ వైద్యులు మాక్సిల్లో ఫేసియల్ సర్జన్ ఎ.ఎస్. మూర్తి ఈ శస్త్ర చికిత్స చేశారు. తాళ్లరేవు, అమలాపురం ప్రాంతాల్లో ఇటువంటి శస్త్ర చికిత్స తొలిసారిగా నిర్వహించినట్లు మూర్తి తెలిపారు. ఈ శస్త్ర చికిత్సకు లక్షలాది రూపాయలు ఖర్చవుతుందని, మా ఆసుపత్రిలో అత్యంత తక్కువ ఛార్జీలతో నిర్వహించినట్లు తెలిపారు. సర్జరీ తరువాత పేషెంట్ చాలా క్షేమంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కాకినాడ అమృత ఆసుపత్రి మత్తు వైద్యులు చిట్టా కిరణ్ కుమార్, అసిస్టెంట్ కిషన్, స్థానిక మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ పి.జగన్నాథ రావు (బాబీ), అక్షయ లాబరేటరీ రేడియోగ్రాఫర్ వెంకట్ పాల్గొన్నారు.


క్యాన్సర్ శస్త్ర చికిత్స అనంతరం రోగితో వైద్యులు

వలస పక్షుల సంరక్షణపై రాష్ట్రస్థాయి వర్క్ షాప్

ప్రజాశక్తి - తాళ్లరేవు

అంతర్జాతీయంగా భారతదేశానికి వస్తున్న వలస పక్షుల సంరక్షణకై డిప్యూటీ డైరెక్టర్ సత్య సెల్వం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ కోరంగి కాన్ఫెక్స్‌లో బొంబే నేచురల్ హిస్టరీ సొసైటీ (బిఎన్‌హెచ్ఎస్) నిర్వహించారు. చిత్తడి నేలలకు ఇతర దేశాల నుండి వస్తున్న వలస పక్షుల గణనలో భాగంగా పక్షుల వలస మార్గాలు, పక్షుల పర్యవేక్షించే పద్ధతులు, పక్షుల మరణాలు, వ్యాధి నివారణ వంటి అంశాలపై డిడి సత్య సెల్వం, సైంటిస్ట్ మహేష్ రాష్ట్రవ్యాప్త అటవీ సిబ్బందికి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వలస పక్షుల అధ్యయనం శిక్షణ కరదీపికను సిసిఎఫ్ ఎస్.శరవణన్, జిల్లా ఫారెస్ట్ అధికారి ఐకెవి రాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి ఐకెవి రాజు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎస్. శర్వానంద్, ఐ.బి.సి.ఎస్. స్టేట్ కోఆర్డినేటర్ మత్స్యంజయరావు, కోరంగి రేంజ్ ఆఫీసర్ వరప్రసాదరావు, బి ఎన్‌హెచ్ఎస్ సిబ్బంది శివకుమార్, రమేష్, స్థానిక అటవీశాఖ సిబ్బంది విష్ణు అప్పారావు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయి విజేత చిత్తూరు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రాష్ట్రస్థాయి శాప్ లీగ్ బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి ఫేజ్ 2 ఛాంపియన్‌షిప్ పోటీలు కాకినాడ జిల్లా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్ర మొత్తం నుండి 15 టీమ్ లు పురుషుల విభాగంలో, 6 టీములు మహిళా విభాగంలోని పోటీ పడగా పురుషుల విభాగంలో చిత్తూరు మొదటి స్థానం, ఏలూరు ద్వితీయ స్థానం, అనంతపురం తతీయ స్థానం సాధించగా, మహిళా విభాగంలో అనంతపురం మొదటి స్థానం, ద్వితీయ స్థానం రామచంద్రపురం, తతీయ స్థానం కాకినాడ జట్టు విజయం సాధించాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు విజేతలైన క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ జి.చక్రవర్తి, ముఖ్య క్రీడాశిక్షకుడు జగన్నాథ్ రెడ్డి, సత్య సాయి జిల్లా ముఖ్య క్రీడాశిక్షకులు టోర్నమెంట్ కన్వీనర్ సీనియర్ బాస్కెట్‌బాల్ శిక్షకులు ఉదయ భాస్కర్ సిహెచ్‌వి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

వ ట్ట ణం లో ని 22వ వార్డులో డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలని ప్రజలు మంత్రి వేణుకు విజ్ఞప్తిచేశారు. శుక్రవారం పట్టణం లో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్య క్రమం లో ఆయన పాల్గన్నారు. ప్రభుత్వం రూపొందిచిన నవ రత్నాలు అమలు తీరును ఆయన వివరించారు. కార్య క్రమం లో పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ లు స్థానిక ప్రజా ప్రతినిధులు వార్డు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


గడప..గడపకూ.. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వేణు

రక్తహీనత నివారణపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

పిహెచ్‌సి పరిధిలో అంగర రాజమ్మ కాలనీ వద్ద శుక్రవారం రక్తహీనత నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్నకుమారి, డాక్టర్ జె.అనూష ప్రియాంకలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.హీమోలిటిక్ అనీమియా, హైపర్‌వోలేమియా తదితర లక్షణాలతో రక్తహీనత ను గుర్తించవచ్చని అన్నారు. 0-19 సంవత్సరాల కిశోర బాలికలకు, తల్లిదండ్రులకు, గర్భిణులు, బాలింతలకు అనీమియా వ్యాధిపై రక్తహీనతను తగ్గించటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం తదితర అంచాల పై హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు వివరించారు. హెల్త్ సూపర్‌వైజర్ పి.సురేష్, హెల్త్ విజిటర్ మేరీ మనీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం బి. అర్జున్, వైద్య ఆరోగ్య సిబ్బంది మహిళా పోలీసులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వెలుగు, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.


రక్తహీనతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం


యానాం ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ...

ఎంఎల్ఎ గొల్లపల్లి నిరవధిక దీక్ష

- తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు...
- పలు సంఘాల నాయకులు, ప్రముఖుల సంఘీభావం

ప్రజాశక్తి - యానాం

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుక్రవారం ఆమరణ దీక్ష చేపట్టారు. ఉదయం స్థానిక బెజవాడ గార్డెన్స్ లోని తన కార్యాలయం నుంచి కార్యకర్తలు, అభిమానులతో కలిసి వెళ్లి స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయం వద్ద గల జెండా స్తంభం వద్ద ఆయన దీక్షకు దిగారు. ఎంఎల్ఎకు మద్దతుగా అనేకమంది కార్యకర్తలు, అభిమానులు, మహిళలు దీక్షలో పాల్గొన్నారు. పలు సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు, ఆయా సంఘాల నాయకులు శిబిరానికి వెళ్లి తమ సంఘీభావం తెలిపారు. ఈ మేరకు ఎంఎల్ఎ మాట్లాడుతూ రెండు నెలల క్రితం ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ పుదుచ్చేరి అసెంబ్లీ వద్ద ఆమరణ దీక్ష చేపట్టానని అయితే తాను నివేదించిన పలు డిమాండ్లను ముఖ్యమంత్రి రంగస్వామి నెల రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన మీదట దీక్ష విరమించానని తెలిపారు. అయితే రెండు నెలలు గడచినా ఒక్క డిమాండ్ కూడా పరిష్కరించలేదని, యానాం ప్రజల పట్ల తీవ్ర వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. నెరవేర్చగలిగే డిమాండ్లపై కూడా ముఖ్యమంత్రి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఏమనుకోవాలని ప్రశ్నించారు. గత రెండేళ్లు చాలా ఓర్పుతో ఉన్నానని అయినా ప్రభుత్వం యానాం సమస్యల పట్ల చాలా ఉదాశీనంగా ఉందని అందుకే అనివార్యంగా దీక్ష చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. తనను గెలిపించిన ప్రజలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు.


సమస్యల పరిష్కారం కోరుతూ దీక్ష చేస్తున్న ఎంఎల్ఎ అశోక్

యానాంలో తనకు కార్యాలయం కేటాయించిక పోయినా, ప్రొటోకాల్ నిబంధనలు అమలుచేయకపోయినా మాట్లాడలేద న్నారు. ప్రజల కనీస సమస్యలు పట్టించుకోకపోతే చూస్తూ ఊరుకునే వ్యక్తిని కాదన్నారు. యానాం బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి కూడా సాయం అందించని ముఖ్యమంత్రి ప్రజా ఉత్సవాలకు లక్షలు ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు. ప్రజల సమస్యల పరిష్కారంకై నిరంతరం పోరాటం చేస్తానని ఉద్ఘాటించారు. సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తాను పదవులు కోసం కాదని ప్రజల కోసమే ఆందోళన చేపట్టానన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు.నిరసన తెలిపే హక్కు తనకు ఉందని, ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో పండు సిద్దార్థ్ కుమార్, మాగాపు సుబ్బారావు, కాటంశెట్టి రామమూర్తి తదితర నాయకులు, యువకులు, అధిక సంఖ్యలో మహిళలు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. యానాంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - పిఠాపురం

సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ చార్జీలు ఎస్ఎఫ్ఐ నాయకులు ఎంఎల్ఎ పెండెం దొరబాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు సిద్ధూ, శ్రీకాంత్ మాట్లాడుతూ గతంలో 2018లో ఇచ్చిన మెనూకి తగిన విధంగా మెస్ చార్జీలు ఇవ్వకపోవడం వల్ల నాణ్యత గల ఆహారం హాస్టల్ విద్యార్థులకు అందడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాల న్నారు. పెండింగ్‌లో ఉన్న వాటిని తక్షణ విడుదల చేయాలని పెండింగ్ లేకుండా ప్రతినెల రాష్ట్ర ప్రభుత్వం వాటిని విడుదల చేయలన్నారు. అలాగే చదువుకుం టున్న ప్రతీ విద్యార్థికి అమ్మఒడి, విద్యాదీవెన వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ త్వరగా పనులు పూర్తి చేయాలని


ఎంఎల్ఎ దొరబాబుతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లోవరాజు, శ్రీరామ్, చిన్ని, ప్రసన్న ఉన్నారు.

23,24 తేదీల్లో సిసిసిపై గోవాలో వర్క్ షాప్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

స్మార్ట్ సిటీలలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ల పనితీరుపై ఈనెల 23 24 తేదీలలో గోవాలో వర్క్ షాప్ జరగనుందని కార్పొరేషన్ కమిషనర్ కె.రమేష్ తెలిపారు. ఈ అంశంపై స్మార్ట్ సిటీ ఎస్ఇ వెంకట్రావు, సంబంధిత అధికారులతో శుక్రవారం స్మార్ట్ సిటీ కార్యాలయంలో సమీక్షించారు. స్మార్ట్ సిటీ మిషన్ డైరెక్టర్ కూనల్ కుమార్ పర్యవేక్షణలో జరుగనున్న ఈ సదస్సులో దేశంలోని 20 స్మార్ట్ సిటీలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు, ఇతర అంశాలపై సమీక్షి స్తారన్నారు. గోవా వర్క్‌షాప్‌పై ఇక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరుపై చర్చించారు.

వైసిపి పాలనలో అన్నింటా దోపిడీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వైసీపీ పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అన్ని విధాలుగా దోపిడీకి గురవుతున్నారని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ కొండబాబు విమర్శించారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 32 వ డివిజనలో పర్యటించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను స్థానిక ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రిక్కా లక్ష్మి, ఎం.డి జిలాని, నీలాపు విజయ్ కుమార్, తోట రెడ్డి, ఎం.ఎ సయ్యద్, ఎం.డీ. కరీముల్లా, పెరుమల్ల బలరాం, గొర్రెల గోపి, దారపు చిన్న, పొట్లూరి వీరబాబు, బక్సర్ పాల్గొన్నారు.

గడప గడపకూ..

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పెద బ్రహ్మ దేవంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దవులూరు దొరబాబు నిర్వ హించారు. ఇంటింటికి వెళ్లి నవరత్నాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివ రించి అవగాహన కల్పించారు.ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, గ్రామ సర్పంచి నీలపాల సత్య నారాయణ ఉన్నారు.

అనుమానాస్పద మృతి హత్య కేసుగా మార్పు

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలో అనుమానాస్పద మృతిగా నమోదు చేసిన కేసును పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హత్య కేసుగా మార్చినట్లు పట్టణ పోలీసులు శుక్రవారం రాత్రి తెలిపారు. గత నెల 31న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కొణిజాల సురేష్ హత్య గురయ్యాడు. అయితే సంఘటన స్థలంలో తగిన ఆధారాలు లభించని కారణంగా ముందుగా అనుమానాస్పద మృతిగా నమోదు చేశారు. శుక్రవారం పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసును హత్యకేసుగా మార్పు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు. దీనిపై రామచంద్రపురం డిఎస్‌పి, రూరల్ సిఐ పెద్దిరెడ్డి శివగణేష్, పట్టణ ఎస్ఐ ఎం.అశోక్ దర్యాప్తు చేపట్టారు. కేసు ఛేదించేందుకు రెండు బృందాలు ఏర్పాటుచేసి తగిన ఆధారాలకోసం ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. సురేష్ ముమ్మాటికి హత్యే అని అతని కుటుంబ సభ్యులు ముందుగానే విచారణ సందర్భంగా పోలీసులకు తెలిపినట్లు సమాచారం.

సంధిపూడిలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - ఆలమూరు

సంధిపూడిలో శుక్రవారం అడపా జానకిరామయ్య ఇంట్లో అగ్నిప్రమాదం సంభవి ంచింది. వంట గ్యాస్ లీకై ఈ ప్రమాదం సంభ వించి నట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన యువకులు మంటలను అదుపులోకి తీసుకు వచ్చా రు. మంటల్లో పలు విద్యుత్, గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తినష్టం సంభవించినట్లు బాధితులు తెలిపి వాపోతున్నారు.

సమతుల్య ఆహారంతో రక్తహీనత దూరం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సమతుల్య ఆహారంతో రక్తహీనతను దూరం చేయవచ్చని హెల్త్ ఎడ్యుకేటర్ సీతా మహాలక్ష్మి అన్నారు. తాళ్ళరేవులో బాలింతలు, గర్భిణులకు రక్తహీనత నివారణపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఆకుకూరలు, పప్పులు, మాంసకృ తులు ఉన్న ఆహారం తీసు కుంటే రక్తం వృద్ధి ఉంటుందన్నారు.. పంచాయతీ కార్యదర్శి శంకరనారాయణ, ఏఎన్ఎం రోజా, ఆశ వర్కర్లు, యానిమేటర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు : డిఆర్ఒ

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లాలో ఈ నెల 8వ తేదీ ఆదివారం ఏడు కేంద్రాల్లో జరగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు లైజనింగ్, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు సమన్వయంతో పని చేయా లని డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వివేకానంద హాల్‌లో డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డి ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ కె.శ్రీనివాస రావు, అడిషనల్ ఎస్‌పీ పి.శ్రీనివాసరావుతో కలిసి గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ ట్రెజరీ భవంతిలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూం నుంచి ప్రశ్నపత్రాలు, ఓఎంఆర్ షీట్లను సూరంపాలెంలోని ఆదిత్య విద్యా సంస్థల ప్రాంగణంలోని పరీక్షా కేంద్రాలకు చేర్చిన దగ్గరి నుంచి చివరి వరకు ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మొత్తం 4,782 అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద ప్రాథమిక చికిత్స అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. అభ్యర్థులు గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రం, క్లోక్‌రూం, పరీక్ష రాసేందుకు కేటాయించిన గది తదితర వివరాలు స్పష్టంగా తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పటిష్ట భద్రతకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమీపంలో నెట్ సెంటర్లు, జెరాక్సు కేంద్రాలను మూసివేయించాలని అధికారులకు సూచించారు. గర్భిణులు, వికలాంగులకు గ్రౌండ్ ఫ్లోర్లో పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పరీక్ష రెండు సెషన్లలో ఉదయం, మధ్యాహ్నం జరగనున్న నేపథ్యంలో విద్యా సంస్థల ప్రాంగణంలోనే క్యాంటిన్లలో నామమాత్రపు ధరకు మధ్యాహ్న భోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డిఆర్ఒ వివరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్, పశు సంవర్ధక అధికారి డా. సూర్యప్రకాష్, సాంఘిక సంక్షేమ అధికారి జె.రంగలక్ష్మీదేవి, డీపీవో ఆర్.విక్టర్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, మెప్మా పీడీ బి.ప్రియంవద, డీఎంహెచ్‌వో డా. ఎం.శాంతిప్రభ, చీఫ్ సూపరింటెండెంట్లు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు సంబంధించి జిల్లా పరిశీలకులుగా వచ్చిన ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ కె.శ్రీనివాసరావు పరీక్షను ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించేందుకు లైజనింగ్, చీఫ్ సూపరింటెండెంట్లకు మార్గ నిర్దేశనం చేశారు. అదే విధంగా అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.

అవకతవకలపై విచారణ జరపండి

ప్రజాశక్తి - పెద్దాపురం

కట్టమూరు గ్రామపంచాయతీలో జరిగిన అవకతవకలపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు రంగనాథం శ్రీనివాసరావు గ్రామ సభలో అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం అధ్యక్షతన జరిగిన గ్రామసభలో శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం లేకుండా, సర్పంచ్‌కు తెలియ చేయకుండానే ఒక పరిశ్రమ పన్నును రూ.89 వేల నుండి రూ.3,900 లకు మార్చారన్నారు. అలాగే రూ.10 వేలు ఉన్న ఇంటి పన్నును రూ.3 వేలకు మార్చారన్నారు. పన్నుల రూపంలో వసూలు చేసిన సొమ్మును సొంతానికి వాడుకుంటున్నా రన్నారు. ఈ అవకతవకలన్నింటిపై విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ప్రకటించారు. దీనిపై ఇన్‌ఛార్జ్ పంచాయతీ కార్యదర్శి పద్మరాజు మాట్లాడుతూ గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి హయాంలో జరిగిన ఈ సంఘటనలపై ఆయనను పిలిపించి వివరాలు తెలుసుకుంటానన్నారు. ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ బండారు వీరబాబు, జిల్లా అగ్రికల్చర్ కమిటీ సభ్యులు ఏలేటి అనంతలక్ష్మి, నల్లల గోవిందు, బిక్కిన సూర్యకుమారి, సిద్ధాంతపు ప్రసాద్, పెంటా విజయ్ కుమార్, డి భూషణం, సిహెచ్ వెంకన్న బాబు, మాదిరెడ్డి దత్తు,జ్యోతుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.